సాక్షి 24/7
తూర్పుగోదావరి
బుధవారం 27-6-2018
EAST GODAVARI
గరిష్ఠం 36.0° / కనిష్ఠం 29.0°

## పరిశోధనలతో పరిష్కార మార్గాలు

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): స్థానిక సమస్యలను గుర్తించి పరిశోధనల ద్వారా వాటి పరిష్కార మార్గాలను గుర్తించినప్పుడే విశ్వవిద్యాలయాలు తమ కర్తవ్యం నెరవేర్చినట్లవుతుందని ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఫౌండర్, డైరెక్టర్, రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ కె.లక్ష్మీనారాయణ అన్నారు. కాకినాడ జేఎన్‌టీయూకేలో నెలకొల్పిన సైమెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ (సీఓఈ)ను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని పరిశ్రమలకు కావలసిన సాంకేతికతను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని సూచించారు. ఉపకులపతి ఆచార్య ఎస్.రామకృష్ణారావు మాట్లాడుతూ నూతన సాంకేతికతను విద్యార్థులకు అందివ్వడంలో జేఎన్‌టీయూకే ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.లక్ష్మీనారాయణను ఉపకులపతి సిబ్బంది ఘనంగా సత్కరించారు.